ఛేజింగ్.. ఫైరింగ్

పెద్దఅంబర్‌పేట ఓఆర్‌ఆర్ వద్ద కాల్పులు

దోపిడీ దొంగలను పట్టుకునే క్రమంలో ఘటన

పెద్దఅంబర్‌పేట, జూలై 5: శుక్రవారం ఉదయం దాదాపు 9.15 నిమిషాల సమయం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్ద అంబర్‌పేట ఓఆర్‌ఆర్ వద్ద విజయవాడ జాతీయ రహదారిపై భారీ వాహనాలు దూసుకెళ్తున్నాయి. ఇంతలోనే ఓ ఆటోను సాధారణ వాహనాల మాదిరిగానే ఓ కారు ఛేజ్ చేసింది. ఆటో ముందే ఆపేశారు. కారులో నుంచి ఇద్దరు దిగి ఆటోలో కూర్చున్న ఇద్దరిని పట్టుకుంటున్నారు. ఆటోలో ఉన్న ఇద్దరు తప్పించుకునేందుకు పెనుగులాడుతున్నారు. ఇంతలోనే ఫైరింగ్ శబ్దం వినిపించింది. ఇదంతా చూసిన చుట్టుపక్కవాళ్లు ఒక్కసారిగా కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పార్థి గ్యాంగ్ వరుస దోపిడీలు, దొంగతనాలు చేస్తూ.. పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నది. దొంగతనాలతో బెంబేలెత్తిస్తున్నది. ఈ ముఠా కదలికలపై నల్లగొండ సీసీఎస్ పోలీసులు నిఘా పెట్టారు. ముఠాలోని ఇద్దరు సభ్యులు శుక్రవారం నల్లగొండ జిల్లా నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్నట్టు వచ్చిన సమాచారంతో సీసీఎస్ సిబ్బంది.. ఈ విషయాన్ని నగర శివారులోని హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు చేరవేసినట్టు తెలిసింది. ఈ ముఠాను కారులో వెంబడించారు. కొత్త గూడెం చౌరస్తాలో ఈ ముఠా సభ్యులిద్దరూ ఆటోలో ఎక్కినట్టు గుర్తించారు. విజయవాడ జాతీయ రహదారి.. పెద్ద అంబర్‌పేట ఓఆర్‌ఆర్ వద్దనున్న సంపూర్ణ హోటల్ ఎదురుగా ఆటోను ఛేజ్ చేశారు. దొంగలు తప్పించుకునే ప్రయత్నం చేయగా.. నల్లగొండ సీసీఎస్ కానిస్టేబుల్ ఒక రౌండ్ గాల్లోకి కాల్పులు జరిపినట్టు తెలిసింది. ఆ వెంటనే అక్కడకు చేరుకున్న అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ పోలీసుల సహకారంతో దొంగలను అదుపులోకి తీసుకుని, నల్లగొండ జిల్లాకు తరలించారు. అయితే దోపిడీ దొంగల ముఠా సభ్యులను ఛేజ్ చేసి పట్టుకునే క్రమంలో జరిపిన కాల్పులు స్థానికంగా కలకలం రేపాయి.

సురక్షిత సమాజం కోసం పనిచేయండి

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సిటీ పోలీస్ కమిషనర్ సూచన

సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): సురక్షితమైన సమాజ స్థాపనలో పోలీసులకు ఎన్ఎస్ఎస్ సహకారం కీలకమని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో తమ వంతు కృషి చేసేలా ఎన్ఎస్ఎస్ విద్యార్థులను వలంటీర్లుగా నియమించారు. వీరికి శుక్రవారం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మహిళా భద్రత డీసీపీ ధార కవిత నేతృత్వంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పోలీస్ కమిషనర్‌తో పాటు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు సేఫ్ అండ్ అన్‌సేఫ్ టచ్, స్పై కెమెరాలను ఏర్పాటు చేస్తే గుర్తించడం.. డ్రగ్స్ వాడే వారిని కనిపెట్టడం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ కనీసం నెలకు ఒక గంట పాటు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో సమాజ సేవలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అరెస్టు చేయొద్దు

రెండు కేసులపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ శాసన సభ్యుడు మాగంటి గోపీనాథ్‌పై బోరబండ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన రెండు కేసుల్లో అరెస్టు చేయరాదని పోలీసులకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒక తరహా నేరాభియోగాలపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసిన పోలీసుల తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఆ రెండు కేసుల్లోనూ తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు మాగంటిని అరెస్టు చేయరాదని ఆదేశించింది. దీంతో బోరబండ పోలీసులు నమోదు చేసిన రెండు కేసుల్లో మాగంటికి శుక్రవారం ఊరట లభించింది. తదుపరి విచారణ ఈ నెల 19న జరుపుతామని, అప్పటి వరకు పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): నూతనంగా ఎన్నికైన రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్‌కు రాష్ట్ర దేవాదాయ ఉద్యోగుల జేఏసీ కో చైర్మన్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ శుక్రవారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. వీరితో పాటుగా వివిధ జిల్లాల టీఎన్జీవో నాయకులు ఉన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తీరుపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): స్థలాల రిజిస్ట్రేషన్ల నిర్వహణలో తలెత్తే సమస్యలకు అధికారులు చూపుతున్న కారణాలు సమర్థనీయంగా లేవని హైకోర్టు వ్యాఖ్యానించింది. రెవెన్యూ వ్యవస్థలోనే లోపాల కారణంగా ఇలా జరుగుతోందని అభిప్రాయపడింది. రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ, జీఎస్టీ, ఇతర ఫీజుల భారంతో సతమతమయ్యే జనానికి సబ్ రిజిస్ట్రార్లు లేవనెత్తే అర్థంపర్థం లేని అభ్యంతరాలతో సమస్యలు జఠిలమవుతున్నాయని మండిపడింది. కోర్టు వివాదం ముగిసిన తరువాత కూడా తాజా కోర్టు ఉత్తర్వుల ప్రతిని తేవాలని పట్టుబట్టడంతో సామాన్య ప్రజలకు తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన అనంత రామేశ్వరీదేవి వేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ విచారణ జరిపారు. కోర్టుకు వ్యక్తిగతంగా హాజరైన పెద్దఅంబర్‌పేట సబ్ రిజిస్ట్రార్‌ను న్యాయమూర్తి నిలదీశారు. 2024 మేలో వారసత్వ వివాదానికి సంబంధించి ఆర్డీవో, ఇబ్రహీంపట్నం ఇనాం ట్రైబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్లు చేసేందుకు ఎందుకు నిరాకరించారని ప్రశ్నించారు. పిటిషనర్ న్యాయవాది మద్ది రాజేశ్ వాదిస్తూ, తాజా కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ నిరాకరించారని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో కౌంటర్ వేయాలని ఆదేశించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణను 9వ తేదీకి వాయిదా వేశారు.

నెక్సస్ మాల్‌లో ఆగస్టు 15 వరకు ఆఫర్లు

జూబ్లీహిల్స్, జూలై 5: హైదరాబాద్‌లోని నెక్సస్ మాల్‌లో ది వైబ్ చెక్ సేల్‌లో భాగంగా ఈ నెల 7 వరకు 50 కంటే ఎక్కువ బ్రాండ్‌లపై 50 శాతానికి పైగా తగ్గింపు నివ్వడంతో పాటు ఎండ్ ఆఫ్ సీజన్ ఆఫర్స్‌లో భాగంగా ఫ్యాషన్ వేర్, ఉపకరణాలు, పాదరక్షలు, సౌందర్య ఉత్పత్తులపై పండ్రాగస్టు వరకు 60 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

తాజ్‌కృష్ణలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమావేశం

సిటీబ్యూరో, జూలై 5(నమస్తే తెలంగాణ): కౌన్సిల్ వేళ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులలో గుబులు మొదలైంది. సమావేశంలో ప్రతిపక్ష పార్టీల సభ్యులు బలంగా ఉండడం.. 7 నెలల పాలనపై ప్రతిపక్ష పార్టీల నేతలు నిలదీసే అవకాశమున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నగరంలోని తాజ్‌కృష్ణ హోటల్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సమావేశమైనట్లు సమాచారం.

ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్

సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ప్రైవేటు బస్సు డ్రైవర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మియాపూర్ పరిధిలో ప్రైవేటు బస్సు డ్రైవర్లకు నిర్వహించిన బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో ఒక ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మద్యం మత్తులో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. మద్యం తాగి బస్సులు నడిపితే జైలు శిక్ష తప్పదని పోలీసులు హెచ్చరించారు.

సీపీకి సన్మానం..

గోల్కొండ కోట నాగదేవత పుట్ట వద్ద నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి, జ్ఞాపికను అందజేస్తున్న సంఘ సేవకులు సిరుగుమల్లె రాజువస్తాద్, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి తదితరులు. **- మెహిదీపట్నం, జూలై 5**

కానిస్టేబుల్‌పై కిడ్నాప్ ఆరోపణలు..

అవాస్తవమని కొట్టిపారేసిన టప్పాచబుత్ర పోలీస్

కార్వాన్, జూలై 5: టప్పాచబుత్రలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్‌పై కిడ్నాప్ ఆరోపణలు నగర పోలీస్ విభాగంలో కలకలం సృష్టించాయి. అయితే ఆ రోపణలు అవాస్తవమని స్థానిక ఇన్‌స్పెక్టర్ కొట్టిపారేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు... టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లో రాజేశ్ అనే కానిస్టేబుల్ నకిలీ మందులు తయారు చేస్తున్నాడనే ఆరోపణలపై సుల్తాన్‌బజార్‌కు చెందిన మనీశ్‌కుమార్ అక్రమంగా నిర్బంధించి డబ్బులు డిమాండ్ చేశాడనే ఆరోపణలు వచ్చాయి. అయితే డబ్బులు ఇవ్వకపోవడంతో కానిస్టేబుల్ ఈ నెల 3వ తేదీన అతడిని కిడ్నాప్ చేసి పురానాపూల్‌కు తీసుకెళ్లాడని అక్కడ నిర్బంధించి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు వచ్చాయి. మనీష్ కన్పించడం లేదంటూ అతని కుటుంబ సభ్యులు సైతం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, సుల్తాన్‌బజార్ పోలీసులు టప్పాచబుత్ర పోలీసులకు ఫోన్ చేసి విషయంపై ఆరా తీసి, వారి కుటుంబ సభ్యులను అక్కడకు పంపించారని తెలిసింది. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో కానిస్టేబుల్, బాధితుడు ఇద్దరు రాజీ పడిన విషయం పెద్దది కాకుండా, ఉన్నతాధికారుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త పడ్డారని తెలిసింది. ఈ ఘటనపై సోషల్‌మీడియాలో కూడా వైరల్ అయ్యింది.

మనీశ్‌పై ఫిర్యాదు రావడంతో స్టేషన్‌కు తెచ్చాం..

కానిస్టేబుల్ రాజేశ్‌పై ఎలాంటి ఫిర్యాదు లేదని, అతడిపై ఎలాంటి కిడ్నాప్ కేసు నమోదు కాలేదని సుల్తాన్‌బజార్ పోలీసులు పేర్కొన్నారు. మనీశ్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు తమ స్టేషన్‌కు వచ్చి టప్పాచబుత్ర పోలీసులమని చెప్పి మనీశ్‌ను తీసుకెళ్లారని చెప్పారని, దీంతో ఈ విషయమై టప్పాచబుత్ర పోలీసులను సంప్రదించామని, మనీశ్‌పై ఫిర్యాదు రావడంతో తామే స్టేషన్‌కు తీసుకొచ్చామని తెలిపారని సుల్తాన్‌బజార్ పోలీసులు వెల్లడించారు. దీనిపై టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్ఐలు అబ్దుల్ ఆదిల్, అమ్జద్ షరీఫ్ మాట్లాడుతూ.. టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే సాయి కుమార్ అనే వ్యక్తి మనీశ్ అనే వ్యక్తి పై ఫిర్యాదు చేసినందున తమ సిబ్బంది మనీశ్ ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు తెలిపిన తరువాతే స్టేషన్‌కు తీసుకొచ్చామని తెలిపారు. విచారించి వెంటనే మనీశ్‌ను పంపించేశామని, ఈ ఘటన జరిగి రెండు రోజులయ్యిందని, ఇప్పుడు ఎందుకు కిడ్నాప్ అంటూ ప్రచారం జరుగుతుందో తెలియదని, రాజేశ్ అనే కానిస్టేబుల్‌పై మీడియా, సోషల్‌మీడియాలోలో వచ్చిన కథనాలు అవాస్తవమన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జూలై 5: ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారం డివిజన్ భరత్‌నగర్ కౌకూర్‌లోని రాజీవ్ గృహకల్ప, వాంబే భవనాలకు నీటి సౌకర్యం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే.. ధర్నా చేసి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గృహకల్ప, వాంబే భవనాలకు నీటి సౌకర్యం కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ , వాటర్ వర్క్స్ జీఎంతో చర్చించామని, నిధులు ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉన్నదని చెప్పి..అధికారులు తప్పించుకుంటున్నారన్నారు. దాదాపు 18 ఏండ్ల కిందట వాంబే గృహాలను నిర్మించారని, అక్కడ ఇప్పటికీ విద్యుత్ మీటర్ లేకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబును కలిసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం భాస్కర్, మేనేజర్ మల్లికార్జున్, డీఈ కార్తిక్, ఏఈ రవళి, ఎలక్ట్రికల్ ఏఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతుల్లో గుండె జబ్బుకు చికిత్స

డాక్టర్ వి.సూర్యప్రకాశ్ రావు

అంబర్‌పేట, జూలై 5: దీర్ఘకాలిక ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆధునిక జీవన శైలి విధానంతో గుండె వ్యాధులు ఎక్కువవుతున్నాయని కేర్ దవాఖాన ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అధిపతి డాక్టర్ వి.సూర్యప్రకాశ్ రావు అన్నారు. ఇటీవల జపాన్‌లో జరిగిన సీటీఓ క్లబ్ 24వ సదస్సులో ఆయన పాల్గొని.. మూసుకుపోయిన గుండె నాళాలకు ఎలాంటి ఆపరేషన్ లేకుండా సీటీఓ, పీసీఎస్ చికిత్సతో నివారించడం, నయం చేయడంపై ప్రసంగించినట్లు వివరించారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుండె జబ్బులకు ఆరోటిక్ స్టెనోసీస్ చికిత్స విధానంలో టీఏవీఐ ద్వారా సమగ్ర మార్పులను చేస్తుందని తెలిపారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన..

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ

సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ నిలిచిపోయింది. సాఫ్ట్‌వేర్ మార్పు నేపథ్యంలో తలెత్తిన సాంకేతిక లోపంతో గడిచిన రెండు రోజులుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దరఖాస్తు సమయంలో పీడీఎఫ్ తీసుకోకపోవడం, ఎర్రర్ రావడం లాంటివి జరిగాయని అధికారులు తెలిపారు. ఈ సమస్య శుక్రవారం సాయంత్రం నుంచి తొలిగిపోయిందని, యథావిధిగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నట్లు అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలనైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 7 జులై-అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్-చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్-కాశీయాత్ర, 10 డిసెంబర్-రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★Gated Community, RERA Approved Villa Plots for Sale with Bank Loans on Bombay Highway, Near Sangareddy. Contact: 9154367697. NT-328289

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★ఘటకేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★విజయవాడ హైవేలో హైవే ఫేసింగ్ HMDA, DTCP లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. గజం: రూ. 13K to 25K & 12500. Ph: 9603849814, 6305680989. NT-326015

★కల్వకుర్తి మున్సిపాలిటీ లిమిట్స్‌లో INDP ఓపెన్ ప్లాట్స్, తిరుపతి బైపాస్ రోడ్‌కు దగ్గరలో, 40' రోడ్స్ All Devps.తో, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. గజం: రూ. 15-25 వేలు. Ph: 8639201611, 9849370812. NT-334247

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★1 లక్షకే 121 గజాల ప్లాట్... పండ్ల మొక్కలతో, హైవే రోడ్‌కు 5 Km., 100 ఎకరాల మెగా వెంచర్, స్పాట్ రిజిస్ట్రేషన్, తక్కువ ధర వున్నప్పుడే కొనండి, నారాయణఖేడ్. Cont: 8500664291. NT-325865

★DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

PLOT FOR SALE

★గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3BHK, 1000-1550 Sft. @ 5,500 per Sft. Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-333830

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

★39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

HOUSE FOR SALE

★Alwal 244/Sq.yds. @ 68 Lakh only. E/F, 2BHK Indp. Old House with Car Parking, 30 Ft. Roads, Well Developed Colony. Ph: 7331183679 / 7893597609. NT-97840

★2BHK Independent House for Sale in Peerzadiguda, 75L. Contact No. 9490792822. NT-02492

★House for Sale at Street No.8, Gayatri nagar, Bandlaguda Jagir, 180 Sq.yards, 5800 Sq.ft. buit up area, 10 years old. Contact: 9866001996 & 6303004248. NT-328273

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★Wanted urgently SSC Passed Boys with 2 Wheeler and valid Driving Licence for Courier Delivery in and around locality of Panjagutta. Contact: 8309965105. NT-1557

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 90003333255న సపోర్ట్ చేస్తాము. NT-339516

★అజీజ్ నగర్ సమీపాన ఉన్న ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్లు, డైనింగ్ సూపర్‌వైజర్లు, హెల్పర్లు, స్వీపర్లు కావలెను. Ph: 9849079995, 9848503670. NT-328270

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899. NT-325758-All

CHANGE OF NAME

I, M BALARAJU S/o Sri.M Balaiah R/o 1-8-724/A/30, Vegetable Market Road, Nallakunta, Hyderabad-500044, Telangana I have changed my name from M BALA RAJU to M BALARAJU in my Sons MAKAM NIHAL Xth (ICSE) record my name is mentioned as M BALA RAJU to be changed as M BALARAJU

WANTED TEACHERS

★Need All Subjects Teachers: Salary up to 50K (Jubilee Hills & Hitech City zones). Arya Placements. 7075305205. NT-328272

TO-LET COMMERCIAL

★Commercial 2000 Sft., Fully Furnished Plug & Play, New, 30 Seater Office, Pragathi Plaza, 1st Floor, Ayyappa Society, Madhapur. 9063284312. NT-333831

TO-LET

★Two Bedrooms Big Hall, Kitchen, Store, WC/Bath Independent Ground Floor Coloured/ Painted Vacant with Direct Water connection available for Rent at Doodbowli Road, Near Kalabhairavi Hanmanji Temple. Contact: 9346666675. NT-326102

CHANGE OF NAME

★I, GUNDEPURAM MANJULA, R/o. 5-12-164, Nlb Nagar, Hyderabad, Telangana. Changed My Name as RACHAKONDA HEMALATHA, W/o. Rachakonda Kumar. NT-02491

★I, VIJAYALAXMI GURRAM, R/o. H.No. 11-9-122, Laxmi Nagar, Saroornagar, LB Nagar, Rangareddy Dist.-500 035, Telangana. Changed My Name as UMARANI DONTHA. NT-325751

★I, P.SAILAJA, D/o. Sudharshan Reddy, W/o. Annu Sridhar Reddy, hereby Changed My Name as ANNU LAT